ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

# ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కవిత్వోద్యమాలు

**Dr Madanapalli Subramanyam**

Academic Consultant, I A S E, Sri Venkateswara University, Tirupati-517502

**Article Received: 04/10/2025**
**Article Accepted: 07/11/2025**
**Published Online: 09/11/2025**
**DOI:10.53414/Sahithyatharangini.2025.2492**

**సంక్షిప్తం:**

ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కవిత్వోద్యమాలు 19వ శతాబ్దం చివరి నుండి 20వ శతాబ్దం మధ్య వరకు విస్తృత ప్రభావం చూపాయి. ఈ దశలో, పూర్వ సంప్రదాయ కవిత్వం నుంచి కొత్త, ఆధునిక కవిత్వ శైలి, భావ ప్రకటన మరియు సామాజిక–రాజకీయ అంశాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, స్త్రీవాద, దళితవాద, మైనారిటీ వాద, జాతీయోద్యమ మరియు ఆంధ్రోద్యమ కవిత్వం వంటి ఉద్యమాలు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. ఈ ఉద్యమాలు వ్యక్తిగత భావోద్వేగాలు, సామాజిక సమస్యలు, జాతీయ చైతన్యం, స్త్రీ–హక్కులు, దళిత–సమస్యలు మరియు మైనారిటీ సమస్యలను ప్రతిబింబించాయి. అందువల్ల, ఆధునిక తెలుగు కవిత్వోద్ధతులు భవిష్యత్తు సాహిత్యానికి దిశానిర్దేశకంగా నిలిచాయి.

**Keywords (కీవర్డ్స్):** ఆధునిక తెలుగు సాహిత్యం, భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, స్త్రీవాద మరియు దళితవాద సాహిత్యం

**పరిచయం:** తెలుగు సాహిత్యంలో క్రీ.శ. 1875 తరువాతసాహిత్యాన్ని ఆధునిక యుగము అంటారు. ఈ యుగంలో తెలుగు సాహితీ ప్రక్రియ వస్తువు, శైలి, తదితర అంశాల పరంగా విప్లవాత్మకమైన మార్పులకు లోనయింది. ఈ మార్పుల వెనుక పలు రాజకీయ, సామాజిక, ఉద్యమాలు ప్రభావాలు ఉన్నాయి. ఆంగ్ల భాష అధ్యయనం తెలుగు సాహితీవేత్తల తెలుసుకోవడం వంటివి కథ నవల వంటి కొత్త ప్రక్రియలను అభివృద్ధి చేసేందుకు ఉపకరించింది. గురజాడ అప్పారావు వంటి వ్యవహారిక భాషా వాదులు వివిధ కష్టనష్టాలకు ఓర్చి వ్యవహార భాషను, విద్యాభ్యాసం, సాహితీ సృష్టి, వంటి వాటిని ఉపయోగించించారు. ఈ విషయంలో అభ్యుదయ వాదులు విప్లవాత్మక మార్పు తెచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం, కమ్యూనిజం, వంటి రాజకీయ ఉద్యమాలు, ఆర్యసమాజం, బ్రహ్మ సమాజం, తదితర సామాజిక ఉద్యమాలు, తెలుగు సాహిత్యాన్ని విస్తృతంగా ప్రభావితం చేశాయి. ఆంగ్ల సాహిత్య అధ్యయనం వల్ల ప్రక్రియ, వస్తువు, శైలి, వంటి విషయాల్లో ప్రఖ్యాత సాహిత్యం నుంచి తెలుగు సాహిత్యం ప్రభావితమైంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

**19వ శతాబ్దం – పునరుజ్జీవన దశ**

ఆధునిక తెలుగు సాహిత్యం 19వ శతాబ్దం చివరలో ప్రారంభమైంది. ఈ దశలో కవిత్వం ఎక్కువగా సాంప్రదాయాల ఆధారంగా ఉండేది. కవులు రామాయణం, మహాభారతం, మరియు ధార్మిక ఇతిహాసాలను ఆసక్తిగా వ్రాశారు. బాలకృష్ణరాయుడు వంటి కవులు పూర్వ సంప్రదాయానికి మన్నింపుగా కవిత్వాన్ని నిర్మించారు. ఇంగ్లీష్ విద్య మరియు పాశ్చాత్య సాహిత్య ప్రభావం కొత్త ఆలోచనలకు దారి తీసింది. ఈ పరిణామంలో, సమాజంలోని సమస్యలపై కూడా కవిత్వం స్పందించడం ప్రారంభమైంది. ధార్మిక, నైతిక, మరియు శిష్య విద్యా అంశాలు కవిత్వంలో ప్రాధాన్యం పొందాయి. పూర్వకావ్య శైలులు ఇంకా ప్రధానంగా కొనసాగాయి. కవిత్వంలోని అలంకార, చందస్సు, రూపకల్పనలో సరళత కనిపించింది. సామాజిక మార్పులకు కవిత్వం కేవలం ప్రేరణగా ఉపయోగపడింది. ఈ దశలోని కవిత్వం భవిష్యత్తు ఆధునిక ఉద్యమాలకు పునాది పెట్టింది.

**20వ శతాబ్దం – సామాజిక-రాజకీయ కవిత్వం**

20వ శతాబ్దంలో తెలుగు కవిత్వం కొత్త దిశలో అభివృద్ధి చెందింది. సామాజిక సమస్యలు, అసమానతలు, పేదరికం ప్రధాన అంశాలుగా మారాయి. కవులు గిరిజనుల పరిస్థితులు, మహిళల హక్కులు, విద్యావ్యవస్థపై కవిత్వం ద్వారా దృష్టిపెట్టారు. **గంగాధర్**, **వేమూరి రామరావు** వంటి కవులు సమాజానికి సందేశాలను ఇచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమానికి తోడ్పడే విధంగా కవిత్వం పాఠకులను ప్రభావితం చేసింది. రాజకీయ చైతన్యాన్ని, జాతీయ భావాన్ని కవిత్వంలో వ్యక్తం చేశారు. ఈ దశలో, కవిత్వం కేవలం అందమూ శ్రావ్యమూ కాకుండా, ప్రజలకు ఆలోచన, స్ఫూర్తి ఇచ్చేది అయ్యింది. సామాజిక కవిత్వం ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ మార్గదర్శకంగా నిలిచింది. కొత్త భావాలను మరియు ఆలోచనలను వాక్యరూపంలో వ్యక్తం చేసింది. కవిత్వం సామాజిక మార్పుకు కీలక సాధనమైంది.

**భావకవితా ఉద్యమం:-** క్రీ.శ. 1910 నుండి 1935 వరకు భావకవిత్వం తెలుగు సాహిత్యం పై తన ప్రభావాన్ని చూపించింది. ఆధునిక తెలుగు సాహిత్య భావకవులు కవిత్వంలోనే కాక సామాజిక కట్టుబాట్లను ప్రజల వేసి భాషల్లోనూ, ప్రత్యేకతను ప్రదర్శించారు. భావకవిగా పేరుగాంచిన దేవులపల్లి కృష్ణశాస్త్రి భావ కవిత్వానికి వారధి లాంటివాడు. భావ కవిత్వంలో వస్తువు బట్టి ప్రణయ కవిత్వం, ప్రకృతి కవిత్వం, భక్తి కవిత్వం, దేశభక్తి కవిత్వం, సంఘసంస్కరణ కవిత్వం, స్మృతి కావ్యాలు, స్వేచ్ఛ ప్రియ కవిత్వం అనే శాఖలుగా విభజించవచ్చు. బసవరాజు అప్పారావు గారి గీతాలు విశ్వనాథ సత్యనారాయణగారి కిన్నెరసాని పాటలు కుమారుని ప్రేమగీతాలు దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి కృష్ణపక్షం, ఊర్వశి, మంగళకాళి ప్రవాసము, అబ్బూరి రామకృష్ణారావు గానము, మల్లికాంబ సత్యనారాయణ రచించిన దీపావళి, నాయని సుబ్బారావు రచించిన వేదవ్యాస దేవము, దువ్వూరి రామిరెడ్డి చిన్న భగ్న హృదయం, మల్లవరపు విశ్వేశ్వర రావు కళ్యాణ కింకణి తమ రచనలోని కవితా శిల్పంతో ప్రజల్ని చైతన్యవంతులుగా చేశాయి.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

**అభ్యుదయ కవితా ఉద్యమాలు:-** భావ కవిత్వం పై తిరుగుబాటుగా అభ్యుదయ కవిత్వం వెలువడింది భావకవిత్వ కాలంలో ప్రపంచ రాజకీయ పరిణామాలు మారిపోతూ వచ్చాయి ఆ కాలంలో కమ్యూనిస్ట్ మేనిఫెస్టో సిద్ధాంతాల కు అనుకూలంగా సాహితీ ప్రక్రియ జరిగేవి. తద్వారా అభ్యుదయ కవితా ఉద్యమం మొదలైంది. క్రీ.శ. 1935లో అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడడం క్రీ.శ. 1943లో ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడి తాపీ ధర్మారావు అధ్యక్షతన తెనాలిలో ప్రథమ మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. అభ్యుదయ కవిత్వానికి ఆద్యుడైన శ్రీశ్రీ మహాప్రస్థానం, దాశరథి గారి అగ్నిధార రుద్రవీణ, సోమసుందర్ రచించిన వజ్రాయుధం, దాశరథి గారి అగ్నివీణ, ఆరుద్ర గారి త్వమేవాహం, రెంటాల గోపాలకృష్ణ సంఘర్షణ, బెల్లంకొండ, ఏల్చూరి సుబ్రహ్మణ్యం, కుందుర్తి ఆంజనేయులు, నయాగరా కవుల రచనలు ఆధునిక కవిత్వ ఉద్యమానికి బాటలు వేశాయి.

**20వ శతాబ్దం – భావోద్వేగ కవిత్వం**

భావోద్వేగ కవిత్వం వ్యక్తిగత అనుభూతులు, ప్రేమ, విరహం, ఆత్మవిశ్లేషణలపై కేంద్రీకరించింది. మల్లాది వెంకటకృష్ణయ్య, బెండపూడి కృష్ణమూర్తి వంటి కవులు ఈ దిశలో ప్రత్యేకంగా కనిపించారు. వ్యక్తిగత భావాలను సాంప్రదాయకావ్య శైలిలో కాకుండా, కొత్త శైలిలో వ్యక్తం చేశారు. ప్రేమ, మమకారం, స్నేహం, అనుబంధాల లోతును కవిత్వం ద్వారా చూపించారు. ఈ కవిత్వం వ్యక్తిగత అనుభూతులను పాఠకుడితో అనుసంధానించింది. భావాల లోతు, సౌందర్యం, ప్రకృతి, జీవితం వంటి అంశాలను కవిత్వంలో చేర్చారు. వ్యక్తి మనస్సులోని కల్పనలు, ఆలోచనలు ప్రధానాంశాలుగా మారాయి. వ్యక్తిగత భావాలను విశ్లేషణాత్మకంగా, లోతుగా చెప్పడం ద్వారా కవిత్వం కొత్త దిశను పొందింది. ఈ దశలో, కవిత్వం వ్యక్తి భావాలకు ప్రతిబింబం.

**నవయుగ కవిత్వం**

1930–40ల మధ్య ప్రారంభమైన నవయుగ కవిత్వం ప్రధానంగా ఆశావాదానికి, స్వాతంత్ర్యోద్దీపనానికి ప్రతిఫలించింది. గురజాడ అప్పారావు, కవి శ్రీకాంత్ వంటి కవులు కొత్త శైలిలో, సామాజిక, రాజకీయ సందేశాలను ప్రేరేపించారు. ఈ కవిత్వంలో ప్రజల చైతన్యం, సమాజం మార్పు, అభ్యుదయ భావనలు ప్రధానంగా కనిపించాయి. స్వాతంత్ర్య ఉద్యమం, సామాజిక సమానత్వం, దారిద్ర్య నిర్మూలన, విద్యావ్యవస్థలో మార్పులు ప్రధాన అంశాలుగా ఉన్నాయి. భాషలో సాధారణ ప్రజల భాషను ఉపయోగించడం ప్రారంభమైంది. కొత్త కవిత్వ రూపాలు, స్వతంత్ర శైలులు, ఫ్రీ వర్స్ వాడకం కనిపించింది. భావ ప్రకటనలో స్వతంత్రత, వ్యక్తిత్వ స్వాతంత్ర్యం ప్రధాన లక్షణంగా మారింది. కవిత్వం సమాజానికి మార్గదర్శకంగా, ఆలోచనలకు ప్రేరణగా నిలిచింది. ఈ దశ ఆధునిక తెలుగు కవిత్వానికి బలమైన పునాది.

**విప్లవ కవిత ఉద్యమం:-** భావ కవిత్వంపై తిరుగుబాటు చేస్తూ అభ్యుదయ కవిత్వం వచ్చింది అభ్యుదయ కవిత్వం తర్వాత విప్లవ కవిత్వం వచ్చింది. పశ్చిమబెంగాల్

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

రాష్ట్రంలోని నక్సల్బరి జిల్లాలో జరిగిన రైతు కూలీ పోరాటం ఆంధ్రప్రదేశ్లోని విప్లవ రచయితల కు ప్రేరణ ఇచ్చింది. బెంగాల్నుంచి నుంచి ఈ పోరాటం శ్రీకాకుళం జిల్లా వరకు వ్యాపించింది. క్రీ.శ. 1965-68 మధ్య దిగంబర కవులు అయినా నగ్నముని, చెరబండరాజు, జ్వాలాముఖి, నిఖిలేశ్వర్, భైరవయ్య, మహాస్వప్న అనే ఆరుగురు కవులు సంఘంలో వ్యాపించిన కుహనా విలువల్ని తొలగించాలని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. తమ సాహిత్యం వల్ల ప్రజా పోరాటాలను ప్రోత్సహించేలా చేయాలనే ఆలోచన ఆనాటి రచయితల్లో కలిగింది. తద్వారా విప్లవ రచయితల (విరసం) సంఘం ఏర్పడింది. విరసం మొదటి అధ్యక్షుడు శ్రీ శ్రీ. తెలుగులో విప్లవ కవిత్వానికి సుబ్బారావు పాణిగ్రాహి మూలపురుషుడు. "సాహిత్యము ఆయుధ విశేషం సమగ్రమైన మానవ స్వాతంత్ర్యం వైపే విప్లవ సాహిత్యం జరిపే మహాప్రస్థానం. అని విరసం తన పోరాట మార్గాన్ని స్పష్టం చేసింది. విశ్వమానవ వాదాన్ని మార్క్సిజం-లెనినిజం ఎలుగెత్తి చాటడం కర్తవ్యం గా ప్రకటించింది. శ్రీశ్రీ మరోప్రస్థానం, నగ్నముని తూర్పు గాలి, చెరబండరాజు రాసిన దిక్సూచి, ముట్టడి, కాంతి యుద్ధం, జన్మహక్కు. జ్వాలాముఖి ఓటమి తిరుగుబాటు నిఖిలేశ్వర్ మండుతున్న తరం, శివసాగర్ ఉద్యమం నెలబాలుడు త్రిపురనేని శ్రీనివాస్ రహస్య ఉద్యమం రచనలు తెలుగు విప్లవ కవితోద్యమం రచనలను చెప్పవచ్చు.

**స్త్రీవాద సాహిత్యం:-** భారతీయ సమాజంలో స్త్రీకి అత్యంత గౌరవం ఉన్నప్పటికీ సమాజంలో స్త్రీ యొక్క వాస్తవిక స్థితి అంత గొప్పగా లేదు. పురుషులకు విన్న విలువ లేదని చెప్పవచ్చు. భార్యాభర్తల సంబంధం గురించి, పుట్టింటి తో స్త్రీల ఏం అన్నా సంబంధాల గురించి మంచి మాటలు చెప్పినా మనస్మృతి స్త్రీ స్వాతంత్ర్యానికి ఎప్పటికీ అర్హురాలు కాదని చెప్పాడు. సమాజంలో బాల్య వివాహాలు వితంతువును చేయటం సతీ సహగమనం దురాచారం జోగిని వ్యవస్థ స్త్రీ కి ఎటువంటి ఆస్తి హక్కు లేకుండా చేయడం అవలక్షణాలన్నీ సమాజంలో స్త్రీల యొక్క దుస్థితిని తెలియజేస్తున్నాయి. స్త్రీ ఈ దుస్థితి నుండి బయటపడాలని విముక్తి పొందాలని చదువు ఉద్యోగం మానసిక వికాసం కలగాలని స్త్రీ అనేది కేవలం కాదని ఆమె కూడా ఒక మనిషి అని కొందరు రచయితలు రచయిత్రులు సాగించిన సాహిత్యమే స్త్రీవాద సాహిత్యం. తెలుగులో స్త్రీవాద సాహిత్యానికి ఆద్యుడు చలం. చలం తర్వాత స్త్రీల కోసం ఆవేదన చెందిన రచయిత కొడవటిగంటి కుటుంబరావు. స్త్రీవాద సాహిత్య రచయితలుగా పేరొందిన సావిత్రి రాసిన బందిపోటు, రంగనాయకమ్మ గారి జానకి విముక్తి, వోల్గా రచన మానవి, విముక్త, యశోద రాసిన ఈ వగపు ఎందుకే, మహా జిబిన్ రాసిన ఆకురాలే కాలం మొదలగునవి స్త్రీవాద సాహిత్యానికి పేరెన్నికగల రచనలు.

**దళితవాద సాహిత్యం:-** మాహాత్మ గాంధీ అంటరానితనం నేరమనే సిద్ధాంతంతో ప్రభావితులైన కవులు తమ సాహిత్యం ద్వారా ఈ తరాల వారికి సాటి మనిషిని మనిషిగా చూడాలనే తో దళితవాద సాహిత్యం ని మొదలు పెట్టారు. క్రీ.శ.1930 నుండి దళితవాద సాహిత్యం మొదలైంది. 1958లో మహారాష్ట్రలో జరిగిన దళిత సాహితీ మహాసభలో దళిత సాహిత్యం గురించి ప్రస్తావన వచ్చింది. క్రీ.శ.1985 ఆంధ్రప్రదేశ్లో దళిత కవిత్వం ఉద్యమం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-4, (Oct,Nov,Dec), 2025

ప్రారంభమైంది. క్రీ.శ.1990 నుండి తీవ్ర రూపం దాల్చి ఉద్యమ రూపాన్ని సంతరించుకుంది. కుసుమ ధర్మన్న కవి, గుర్రం జాషువా తొలి దళిత కవులు గా పేరొందారు. ఈ దళిత కవిత్వం పాట వచన కవిత్వం కథ కథానిక నాటిక వంటి అన్ని రకాల ప్రక్రియల్లో వెలువడింది. గుర్రం జాషువా గబ్బిలం, ఎండ్లూరి సుధాకర్ గోసంగి, సతీష్ చంద్ర రాసిన పంచమ వేదం, కొలకలూరి ఇనాక్ గారి ఊరబావి, తలలేనోడు, కత్తి పద్మారావు జనతా దేశం, మద్దూరి నగేష్ రచ్చబండ, మొదలగు రచనలు దళిత సాహిత్యంలో వెలువడిన పేరెన్నికగలవి.

**మైనారిటీ వాద సాహిత్యం:-** తెలుగుసాహిత్యంలో ఇటీవల చోటుచేసుకున్న ఉద్యమం మైనారిటీ వాద సాహిత్యం. భాషాపరంగా, సామాజిక పరంగా, అల్పసంఖ్యాక వర్గాల పక్షాన వెలువడిన సాహిత్యం మైనారిటీ వాద సాహిత్యం. ఖాదర్ మొహియుద్దీన్ రచించిన పుట్టుమచ్చ కవితతో మైనారిటీ వాద కవిత్వం ప్రారంభమైంది. మైనార్టీ వారిలో ఒకరు చేసిన తప్పుకి అందర్నీ అవమానపరచడాన్ని ఖండిస్తూ ఏర్పడిన సాహిత్యం మైనారిటీ వాద సాహిత్యతం. మైనార్టీ వర్గం ఎదుర్కొనే సమస్యలు, వివక్షకుగురయ్యే విధానం, వారి ఆచార వ్యవహారాలు, అవహేళనకు గురయ్యేతీరుపట్ల ఆవేదన, మైనారిటీ వాదసాహిత్యంలో కనబడుతుంది. స్కైబాబా రచించిన జిల్ జిలా, ఖాజావలి రచించిన సాయిబు మొదలగునవి మైనార్టీ వాదసాహితీ రచనలు.

**జాతీయోద్యమ కవిత్వం:-** స్వాతంత్రోద్యమ కాలంలో ఉద్భవించిన కవిత్వము జాతీయోద్యమ కవిత్వం. దీనిని దేశభక్తి కవిత్వం అని అనవచ్చు. ఆంధ్రప్రదేశ్ లో జాతీయ భావన 1907లో బిపిన్ చంద్ర పాల్ పర్యటనలో మొదలైంది. బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదిస్తున్న ప్రఖ్యాత కవి చిలకమర్తి లక్ష్మీ నరసింహం "భరతఖండంబు చక్కని పాడియావు... అనే పద్యం ఆనాడు అన్ని సభలో మారుమ్రోగింది. భారత స్వాతంత్ర సంగ్రామంలో ఘట్టమైన హోమ్రూల్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం ,శాసనోల్లంఘనం ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, వంటివి ఆనాటి కవుల కలాలు కదిలించాయి. తద్వారా జాతీయోద్యమ కవిత్వం ప్రారంభమైంది. జాతీయోద్యమ కవిత్వాన్ని కి సంబంధించి గురజాడ అప్పారావు గారి "దేశమును ప్రేమించుమన్నా" రాయప్రోలు సుబ్బారావు "జన్మభూమి" గేయం తెలుగు వారిని ఉర్రూతలూగించాయి. దువ్వూరి రామిరెడ్డి, బలిజేపల్లి లక్ష్మీకాంతం, గరిమెళ్ళ సత్యనారాయణ, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కరుణశ్రీ మొదలగు రచయితలు తమ రచనల్లో జాతీయోద్యమ కవిత్వశాఖని ఏర్పాటు చేశారు.

**ఆంధ్ర ఉద్యమ కవిత్వం:-** ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు మాట్లాడేవారి ప్రాంతాన్ని విడదీసి ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఒక ఉద్యమం ఏర్పడింది. దీన్నే ఆంధ్రోద్యమ ఉంటారు. క్రీ.శ.1913లో గుంటూరు జిల్లా బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని తీర్మానించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రచారం చేసిన నాయకుల్లో కొండా వెంకటప్పయ్య పంతులు ప్రధానమైన వారు.

క్రీ.శ.1914లో బెజవాడలో న్యాపతి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలో మంద సూర్యనారాయణ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాడు.అది అందరూ ఆమోదించారు. పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగం తో క్రీ.శ.1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం మొదలైన నాటి నుండి రాష్ట్రం ఏర్పడే వరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఆకాంక్షిస్తూ రాసిన కవిత్వమే ఆంధ్రోద్యమ కవిత్వం. రాయప్రోలు సుబ్బారావు గారి ఆంధ్రావళి, విశ్వనాథ సత్యనారాయణ రాసిన ఆంధ్రప్రశస్తి, జాషువా రాష్ట్ర పూజ, తుమ్మల సీతారామ మూర్తి గారి రాష్ట్రగానం, హంస సోమసుందర్ శ్రీరామరక్ష, దాశరథి కృష్ణమాచార్యులు కోటి గొంతులు మహా ప్రభాతం ఆంధ్రోద్యమకవిత్వంలో ముఖ్యమైన రచనలు.

**ముగింపు**

ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కవిత్వోద్యమాలు భాష, భావన, మరియు సామాజిక–రాజకీయ అంశాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయి. పూర్వ సంప్రదాయ కవిత్వం నుంచి కొత్త, ఆధునిక భావాలకు మార్పు చోటు చేసుకుంది. వ్యక్తిగత భావాల విశ్లేషణ, సామాజిక సమస్యలపై కవిత్వం ప్రతిబింబం, కొత్త శైలిలో రూపకల్పన ప్రధాన లక్షణాలు. కవిత్వం కేవలం సౌందర్యమే కాక, ప్రజలకు ఆలోచన, ప్రేరణ ఇచ్చే సాధనంగా మారింది. భావోద్వేగ, సామాజిక, రాజకీయ అంశాలను సమన్వయపరచడం ద్వారా కవిత్వం సమాజంలో ప్రభావవంతమైన పాత్ర పోషించింది. ఆధునిక కవిత్వోద్ధతులు భవిష్యత్తు తెలుగు సాహిత్యానికి దిశానిర్దేశకంగా నిలిచాయి. ఈ కవిత్వం సృజనాత్మకత, వ్యక్తిత్వం, మరియు చైతన్యం అందించింది. అందువల్ల, ఆధునిక తెలుగు కవిత్వోద్యమాలు సాహిత్య చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందాయి.

**Works Cited**

ద్వానా శాస్త్రి. *తెలుగు సాహిత్య చరిత్ర*. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2002.
జి. నాగయ్య. *తెలుగు సాహిత్య సమీక్ష*. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1997.
డా. వెలమల సిమ్మన్న. *తెలుగు సాహిత్య చరిత్ర*. ప్రజాశక్తి పబ్లిషర్స్, విజయవాడ, 2017.